# కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం..

- మంత్రి పొంగులేటి మాస్ వార్నింగ్
- దశాబ్దాల కాలంగా సమస్యల్లో ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు అవాంతరాలు తొలగిపోయాయి



2

తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 04 నవంబర్ 2024 | పేజీలు-25

# రా... రమ్మన్నీ!

- 'గోవా'ను మరిపించే టూరిస్ట్ స్పాట్
- మన తెలంగాణలోనే.. లేట్ చేయకుండా వెళ్లొచ్చేయండి
- లక్నవరం జలాశయానికి మరిన్ని పర్యాటక హంగులు
- విభిన్న రకాల బోట్లను అందుబాటులోకి తీసుకొచ్చిన నిర్వాహకులు
- ప్రకృతి ఒడిలో గడిపేందుకు ఆహ్వానిస్తున్న లక్నవరం







2

## రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్

- రూ. 1.50లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తారట..
- రైతులకు మాత్రం సున్నం పెడతాడట.. రేవంత్ సర్కారుపై హరీశ్‌రావు ఫైర్
- రైతు బంధు, వడ్లకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదు
- కల్లాల వద్ద వడ్ల కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు



**హైదరాబాద్**

లక్షా50వేలకోట్లు పెట్టి మూసీ సుందరీకరణ చేస్తారట.. కానీ, రైతులకు మాత్రం సున్నం పెడతాడట అంటూ రేవంత్ సర్కారుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో మాజీ మంత్రి హరీశ్‌రావు పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులను ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నెల రోజులుగా వడ్లు తెచ్చినా కోనేటోళ్లు లేరని.. పట్టించుకునే నాథుడు లేడు అని రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వంలో వడ్లుకొనే దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం వడ్లు - మిగతా2లో

## ప్రభుత్వాల తలరాత మార్చేది వారే..

**ఖమ్మం**

ప్రభుత్వాల తలరాత మార్చే శక్తి ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలకు మాత్రమే ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఖమ్మంలో ఇవాళ(ఆదివారం) సకల ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో వన సమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆశించినట్లే ప్రజా పాలనలో వారి సమస్యలు క్షేత్ర స్థాయిలో ఉద్యోగులకు తెలుస్తున్నాయని - మిగతా2లో



## కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం

**వరంగల్:** వరంగల్‌ను తెలంగాణకు రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దశాబ్దాల కాలంగా సమస్యల్లో ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు అవాంతరాలు తొలగిపోయాయని చెప్పారు. ఆదివారం వరంగల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని మాటిచ్చారు. భద్రకాళి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామని హామీ ఇచ్చారు. భద్రకాళి చెరువును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చెరువుపై సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రభుత్వాల తలరాత మార్చేది వారే..

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ప్రభుత్వాలు ఉంటాయి, పోతాయి కానీ ఉద్యోగులు 30 ఏళ్ల వరకు విధుల్లో ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

**ప్రభుత్వ అధికారులది కీలక పాత్ర ..**

మంత్రులు, ఎమ్మెల్యేల కంటే ప్రజలు ప్రభుత్వ అధికారులను గుర్తు పెట్టుకుంటారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి పరిష్కారిస్తారని.. కానీ కాస్త సమయం కావాలని అన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ వాగ్దానాలు అమలు చేయడంలో ప్రభుత్వానికి ఉద్యోగులు అండగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉద్యోగులే కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వేలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులు వన సమారాధనలో పాల్గొన్నారని.. వారికి పరమేశ్వరుడు ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రభుత్వ ఉద్యోగులు సహకారం మరువలేనిదని అన్నారు. తన హయాంలో పని చేసిన అధికారులు ఎంతో మంది దేశ స్థాయిలో ఉన్నత స్థితికి చేరారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

# రా... రమ్మన్ని!

పర్యాటకదామం లక్నవరం మరిన్ని హంగులతో పర్యాటకులకు స్వాగతం పలుకుతోంది. సహజసిద్ధ అందాలతో అనుభూతులు పంచే ఈ పర్యాటక కేంద్రంలో వాటర్ గేమ్స్, అత్యాధునిక బోట్లు ఆహ్వానం పలుకుతున్నాయి. లాహిరి.. లాహిరి అంటూ నీటిపై విహరిస్తూ సందర్శకులు మైమరిచిపోతున్నారు. పర్యాటకులకు సరికొత్త అనుభూతి పంచేందుకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్నవరం జలాశయానికి మరో ఆకర్షణ తోడైంది. పర్యాటకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విభిన్న రకాల బోట్లను నిర్వాహకులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులో వాటర్ రోలర్‌తో పాటు మూడు రకాల బోట్లు ఉన్నాయి. నీటిలో వాటర్ రోలర్‌తో పాటు తిరుగుతూ పర్యాటకులు వింత అనుభూతికి లోనవుతున్నారు. బోటులో విహరిస్తూ ఫుల్? ఎంజాయ్? చేయొచ్చు : పర్యాటకులను ఆకట్టుకునేలా అందుబాటులోకి తెచ్చిన పల్లకీ బోటు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పల్లకీని తలపిస్తున్న బోటులో విహరిస్తూ పర్యాటకులు మైమరిచిపోతున్నారు. కాళ్లతో తొక్కితే కదిలే పెడల్ బోటు సందర్శకులకు ఆహ్వానం పలుకుతోంది. పాతకాలంలో మాదిరిగా తెడ్ల సాయంతో ముందుకెళ్లేలా కయాకింగ్ బోట్లు ప్రకృతి ఒడిలో గడిపేందుకు రా రమ్మని పిలుస్తున్నాయి.

**పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న లక్నవరం**

చుట్టూ కొండల మధ్య జలాశయంలో బోటుల్లో విహరిస్తుంటే మనసుకు ప్రశాంతంగా అనిపిస్తోందని పర్యాటకులు చెబుతున్నారు. ప్రకృతి అందాలను చూస్తూ మైమరిచిపోతున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాటర్ గేమ్స్ ఆడుతూ పిల్లలు సంతోషంగా గడిపారని తల్లిదండ్రులు చెబుతున్నారు. లక్నవరం సరస్సుకు పర్యాటక హంగులు అద్దినప్పటికీ భోజనం, వసతిపై పర్యాటక శాఖ మరింత దృష్టి సారించాలని సందర్శకులు కోరుతున్నారు.

# రైతులను రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్

-మొదటిపేజీ తరువాయి

దళారులు కొన్నారని.. రైతులు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు గోసపడుతున్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర లేని పరిస్థితి దుస్థితి నెలకొందని.. ఎన్నికలకు ముందు రేవంత్ రైతుల మద్దతు కోరిన విషయాన్ని గుర్తు చేశారు.

ఇప్పుడేమో రైతులకు మద్దతు ధర ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతీ గింజ కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం నెల రోజులైనా కొనడం లేదని.. పగలంతా కోతుల బెడదతో ఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ధర్నాలు చేస్తున్నారని, రైతులను రేవంత్ రోడ్డున పడేశారన్నారు. రైతుల ఓట్లు కావాలని గానీ రైతుల వద్దు వద్దంటున్నారని.. ఒక్కనాడైనా కొనుగోళ్లపై రేవంత్ సమీక్ష నిర్వహించాడా? అంటూ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో రేవంత్ ఊరూరు తిరిగాడని.. ఇప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి చూడాలలని డిమాండ్ చేశారు. వడ్లకు రూ.500 బోనస్ బోగస్ అయ్యిందని.. రైతుబంధు దిక్కులేకుండాపోయిందన్నారు. రేవంత్ ప్రభుత్వం రైతుల ఉసురుపోసుకుంటుందని.. ఎక్కడా మక్కల కొనుగోలు కేంద్రాలు పెట్టలేదని.. పత్తికి కూడా మద్దతు ధర రావడం లేదన్నారు. ఆంధ్రా దళారులు ఇక్కడికి వచ్చి ధాన్యం కొనుక్కువెళ్తున్నారని.. రైతులు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. క్వింటాల్‌కు రూ.500 రైతులు నష్టపోతున్నారన్నారు. సగం మంది రైతులకు రుణమాఫీ జరుగలేదని.. రుణమాఫీకి 31కోతలు పెట్టారని మండిపడ్డారు. కరోనా కష్టకాలంలో కేసీఆర్ రైతుబంధును రైతుల ఖాతాల్లో జమ చేశారని.. కేసీఆర్ 11 సార్లు 72,815 కోట్ల రైతుబంధు ఇచ్చారన్నారు. లక్షా50వేలకోట్లు పెట్టి మూసీ సుందరీకరణ చేస్తారట.. కానీ, రైతులకు మాత్రం సున్నం పెడతాడట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని.. తడిసిన ధాన్యం



ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. ఐకేపీ సెంటర్లకు కొబ్బరికాయలు కొడితే సరిపోతుందా? అంటూ ప్రశ్నించారు. మంత్రులు ఫొటోలకు ఫోజులిచ్చి పోయారని.. క్షేత్రస్థాయిలో కలెక్టర్లు, ఉన్నతాధికారులు పర్యటించాలన్నారు. రైతుల బతుకు గాల్లో దీపంలో తయారైందన్నారు. సోయాబీన్ రైతులకు ఇప్పటికీ డబ్బులు వేయలేదని.. సిద్దిపేట జిల్లాలో 3.60లక్షల ఎకరాల్లో వరిసాగైందని తెలిపారు. 9లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండాయని పేర్కొన్నారు. అధికారులు మాత్రం 800 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. పండిన పంటలో ఒకటో వంతు కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికే పావలాశాతం వడ్లు బయటకు వెళ్లిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అంటూ విమర్శించారు.

రేవంత్ ప్రభుత్వానికి రైతుల మద్దతు కావాలి.. కానీ వారు పండించే వడ్లకు మాత్రం కనీస మద్దతు ధర ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ముందు.. క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తానని ఇదే రైతులకు ఇదే రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీ నేటికి అమలు కావడం లేదని చెప్పారు. అయితే ప్రభుత్వం రైతులకు ఇస్తున్న బస్తాలు నాణ్యత లేకపోవడంతో.. క్వింటాకు రూ. 1000 మేర రైతు నష్ట పోతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

అలాగే రైతులకు కనీస గిట్టుబాట ధర కూడా రావడం లేదంటూ రైతులు ఆందోళన చెందుతున్నారని ఈ సందర్భంగా హరీశ్ రావు పేర్కొన్నారు. వడ్ల రైతుల పరిస్థితులపై వెంటనే సమీక్ష నిర్వహించి.. చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నేటికి ఎన్ని క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారో... అలాగే నేటి వరకు రైతుల నుంచి మీరు ఎన్ని క్వింటాళ్ల వడ్లు కొనుగోలు చేశారో చెప్పాలని ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌ను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




అల్లాదుర్గం నవంబర్ 03 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయ సమ్మేళనం ఇప్పటికీ మరువలేనిదని 1992.. 93వ విద్యార్థులు అన్నారు. అల్లాదుర్గం ప్రభుత్వ పాఠశాలలో 1993 లో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని రేణుక మాత ఆలయ ఆవరణలో జరుపుకున్నారు. సందర్భంగా 31 సంవత్సరాల తర్వాత అందరూ ఒక చోటికి చేరుకున్నారు. ఎన్ని సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులకు వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరి ఒకరు ఆత్మీయంగా ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమలు తెలుసుకున్నారు. ఇలాంటి స్నేహితులు ఉండడం అదృష్టమని విద్యార్థులు నెమరు వేసుకున్నారు. సందర్భంగా ఆటపాటలతో పండుగల ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. చిన్ననాటి గురువులను ఘనంగా సత్కరించారు. సమావేశంలో గురువులు మాట్లాడుతూ మంచి క్రమశిక్షణతో చదువులు నేర్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించిన విద్యార్థులను చూస్తే ఎంత ఉత్సాహం వేసిందని వారు గుర్తు చేశారు. మంచి క్రమశిక్షణతో ఉంటే ఎన్నో సాధించవచ్చని వారు సూచించారు. కార్యక్రమంలో ఆనాటి గురువులు చేట్టయ్య, సుధాకర్, రుద్రప్ప, రమేష్, శంకరయ్య, రామ్ రెడ్డి, రమణ, తో పాటు ఆనాటి పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవగృహకల్ప లోని పార్కును అభివృద్ధి చెయ్యండి

**-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి )

జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లో ఉన్నటువంటి పార్కులను నేడు సిపిఐ బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సభ్యులు ఏసురత్నం,నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సిపిఐ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం భూపోరాటం చేసి గుడిసెలు వెయ్యిస్తుంటే సిపిఐ నాయకత్వాన్ని పిలిచి ప్రభుత్వమే ప్రజలకు ఇండ్లు కట్టించే బాధ్యత తీసుకుంటామని చెప్పి ఆయా ప్రాంతాలో వేలాది రాజీవ్ గృహ కల్పాలను కట్టించి ప్రజలకు ఇచ్చారని అదే సందర్భంలో ప్రజల కోసం పార్కులను కూడా ఏర్పాటు చేసారని,నేడు ఇక్కడ రెండు పార్కులు ఉన్నాయని వాటిని అభివృద్ధి చెయ్యాల్సిందిగా గత ప్రజావానిలో కూడా సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చామని అన్నారు. స్థానిక మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి గారు ఎంతవరకు పరిశీలించారో చూడాలని అన్నారు. ప్రజలు ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయను కోవడానికి, చిన్న పిల్లలు ఆదుకోవడానికి ఏర్పాటు చేసిన పార్కులు నేడు వ్యర్దాలు వేసుకోవడానికి, వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి ఉపయోగ పడుతున్నాయని, రాత్రి సమయంలో మందుబాబులకు, ఆసంఘిక కార్యకలాపాలకు నిలయమైనదని కావున డిప్యూటీ కమిషనర్ వెంటనే పరిశీలించి పార్కును అభివృద్ధి చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహయ కార్యదర్శి దుర్గయ్య కార్యవర్గ సభ్యులు సదానంద్, సహదేవరెడ్డి, ప్రజా నాట్య మండలి బాబు, స్థానిక నాయకులు సాయి రెడ్డి, డేనియల్, ఇమామ్, వంశీ, మహేష్ లు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం







**- రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**
**- మాచార గ్రామ శ్రీమంతుడు**
**- ఎమ్మెల్యే వంశీకృష్ణ**

నాగర్ కర్నూల్ నవంబర్ 3(ప్రజా జ్యోతి ప్రతినిధి)

అచ్చంపేట పట్టణ కేంద్రంలో అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంతో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణ కేంద్రం లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ అనూష ప్రాజెక్ట్ డైరెక్టర్ జలంధర్ రెడ్డి తో కలిసి ఉచిత కంట్రీ వైద్య శిబిరాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ అధ్యక్షత వహించగా మంత్రి అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతానికి చెందిన జలంధర్ రెడ్డి అంచలంచలుగా కాంటాక్ట్ పనులు చేస్తూ నేడు జాతీయస్థాయి కాంట్రాక్టర్గా ఎదగడం అభినందనీయం అన్నారు. ఆయన ప్రజలకు సేవా కార్యక్రమంలో భాగంగా రెండవ ఉచిత శాస్త్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో పుట్టి చిన్నచిన్న కాంట్రాక్టర్లు నిర్వహిస్తూ నేడు జాతీయస్థాయిలో ఏవన్ కాంట్రాక్టర్ గా జలంధర్ రెడ్డి ఎదగడం నల్లమల్ల ప్రాంతానికి ఆదర్శనీయమన్నారు. అదేవిధంగా ఈయనకు మాచారం గ్రామ శ్రీమంతుడుగా జలంధర్ రెడ్డికి నామకరణ ఉందని ఎమ్మెల్యే సూచించారు. మాచారం గ్రామంలో సంక్షేమ అభివృద్ధి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామంలో అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ ద్వారా బీటీ రోడ్లు శ్రీరామ ఆలయం బడికి 16 లక్షల రూపాయలు వేచించడంతోపాటు అంతకుముందు ఆ గ్రామంలో ఉచిత కంటి శాస్త్ర చికిత్స కొరకు 25 లక్షల రూపాయలు ఖర్చు నిర్వహించారని ఎమ్మెల్యే వంశీకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ పాల సిదలీకరణ చైర్మన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నల్లమల్ల ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మారుస్తాం





**- ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**
**- ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధి కొరకు మంత్రి కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం అభినందనీయం**
**- ఎమ్మెల్యే వంశీకృష్ణ**

నాగర్ కర్నూల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల్ల లోతట్టు ప్రాంతంలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని తద్వారా ఈ ప్రాంతాన్ని టూరిజం గా మార్చే విధంగా కృషి చేస్తామని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి ఉమామహేశ్వర క్షేత్రం వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించి ప్రత్యేక పూజలు గావించారు. అంతకుముందు భోగామహేశ్వరం వద్ద పంచ లింగాల ఆలయం తో పాటు నూతన ఆంజనేయ స్వామి ఆలయం వద్ద పలు అభివృద్ధి పనుల కొరకు ఆయన నిధుల నుంచి నిధులను మంజూరు చేస్తూ, పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి తో పాటు పర్యాటక కేంద్రాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో అక్కమ్మ గుహలతో పాటు 16 టూరిజం హబ్ ప్రాంతాలు ఉన్నాయని ఇక్కడ శైవ క్షేత్రాలు అధికంగా ఉన్నాయని తద్వారా ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మారిస్తే ఆలయాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా 2007లో పంచలింగాల గుడి నిర్మాణం జరిగిన పూర్తి కాలేదని ఆలయంలో విగ్రహ ప్రతిష్ట తో పాటు గర్భగుడి నిర్మాణం కాలేదని అదేవిధంగా మంత్రి వర్యులు తమ నిధుల నుండి కోటి 20 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయించడం అభినందనీయమని తద్వారా నియోజకవర్గం ప్రజల తరపున మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీశైల ఉత్తర ధారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర ఆలయ ముందర నేరుగా ఉన్న ప్రాంతాన్ని ఎక్సేషన్ చేస్తూ.. పొడవు వెడల్పు చేయడానికి నిధులు కేటాయించడం జరిగిందని తద్వారా ఉమామహేశ్వర క్షేత్రంలో త్వరలోనే అన్ని పనులు ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గార్ల పార్టీ శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, నియోజకవర్గంలోని వివిధ చైర్మన్లు ఈవో శ్రీనివాసరావు ఆలయ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

అడ్డాకుల, నవంబర్ 03 (ప్రజా జ్యోతి)

అండర్ 17 బాలికలు, అండర్ 19 బాలుర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలను అడ్డాకుల మండలంలోని రాచాల గ్రామంలో ఆదివారం సాయంత్రం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన కవాతు, పాటలు, నృత్యాలను ఎమ్మెల్యే తిలకించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అండర్ 17 బాలికలు, అండర్ 19 బాలుర కబడ్డీ పోటీలను దేవరకద్ర నియోజకవర్గానికి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరటంతో అడిగిన వెంటనే ఇవ్వడం జరిగిందని, పాలమూరు జిల్లాకు స్పోర్ట్స్ యూనివర్సిటీ మంజూరు అయ్యిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ గెలుపు, ఓటములు, సమానంగా తీసుకోవాలని, నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.ఓ. శ్రీనివాసులు, ఎం.ఈ.ఓ కురుమూర్తి, టి.టి.యు, యూ.టి, ఎఫ్, టి.ఎస్.యు.ఎఫ్ జిల్లా అధ్యక్షులు జుర్రు నారాయణ, వెంకటేష్, లక్ష్మణ్ గౌడ్, బీ.టీ.ఎ కార్యదర్శి శంకర్ , పీ.ఆర్.టి.యు,, టి.ఎస్.యు.టి ఎఫ్,,



టి.పి.యు.ఎస్,, టి.టి.యు మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, నాగ మద్దిలేటి, రమేష్ గౌడ్, హన్మంతు, రాచాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫయాజుద్దీన్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి, మాజీ ఎం.పి.పి నాగార్జున రెడ్డి, రాచాల మాజీ సర్పంచ్ తిరుపతయ్య యాదవ్, నాయకులు సునీల్ కుమార్, రాము ప్రశాంత్ రెడ్డి, హేమవర్ధన్ రెడ్డి, దశరథ రెడ్డి, వేగనాథ్, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినిలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ లో జరిగే సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యండి...

– జిల్లా కార్యదర్శి పి సత్యం...

కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :

బాలానగర్ లో సిపిఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చెయ్యాలని సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని మాట్లాడుతూ జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యడం లో కూకట్ పల్లి నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల ప్రజల సహకారం అందించాలని కోరారు. గత 3 సంవత్సరాలలో జరిగిన పోరాటాలు భవిష్యత్ లో జరిపే పోరాటాల తీర్మానాలను ఆమోదిస్తుందని, దేశంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంభిస్తున్నాయి అని అన్నారు. ముఖ్యంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో 5 నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రతి నియోజవర్గం లో 100పడకల ప్రభుత్వ హాస్పిటల్ లను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాట్లు చెయ్యాలి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ లను వెంటనే




అమలు చెయ్యాలని, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ రావు, జిల్లా కమిటి సభ్యులు వెంకట్ రామయ్య, ఐలాపురం రాజశేఖర్, కీలుకాని లక్ష్మణ్, ఎం. శంకర్, ఎం. నరేష్,జిల్లా నాయకులు లింగస్వామి, ఏ. విజయ, శివ ప్రసాద్, పి. శంకర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన డివిజి ట్రస్ట్...

కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :

శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 19 లో నివసించే కానూరి నెహ్రూ (69) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం పరమపదించారు. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను ఆదేశించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మరేళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, సంగమేష్, ముజీబ్, బాలస్వామి, రవీందర్, వాలి నాగేశ్వరరావు, బాబు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో దక్కిన గౌరవం

–పీసీఐలో టీయూడబ్ల్యూజేకు స్థానం

కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :

ట్రేడ్ యూనియన్స్ నియమావళికి అనుగుణంగా కార్యకలాపాలను నిర్వహిస్తూ, అత్యధిక జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర సంఘంగా దేశంలో అగ్రగామిగా నిలిచిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే)కు జాతీయ స్థాయిలో గౌరవం దక్కింది. ప్రతిష్ఠాత్మక ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీసీఐ)లో ప్రాతినిధ్యం వహించే అర్హతను టీయూడబ్ల్యూజే సాధించడం తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టులకు గర్వకారణం. దేశవ్యాప్తంగా 15 జర్నలిస్టు సంఘాలను పీసీఐ గుర్తించగా, ఆ జాబితాలో టీయూడబ్ల్యూజే ఉండడం విశేషం.

## డాలర్ మెడోస్" అప్రోచ్ రోడ్డు సమస్యను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి )

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ డాలర్ మెడోస్ కాలనీలో కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డాలర్ మెడోస్ కాలనీలోని అప్రోచ్ రోడ్డు సమస్యను హౌసింగ్ బోర్డ్ అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని తెలియజేశారు. అదేవిధంగా డాలర్ మెడోస్ కాలనీలో మంజీరా, వీధి దీపాల వంటి మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, డాలర్ మెడోస్ కాలనీ అధ్యక్షులు నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, కాలనీవాసులు దినకర్, వంశీ, కృష్ణ, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన నందూరి వారి వివహాత్సవం ముఖ్యఅతిథి : దరువు అంజన్న



కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట లోని సాయిబాబా టెంపుల్ లో నందూరి వారి వివావోత్సవం ఘనంగా నిర్వహించబడింది, నందూరి ప్రసన్నారెడ్డి చెల్లెలు ప్రత్యూష మరియు సుకుమార్ యొక్క వివాహం జరుపబడినది , ఈ వివావోస్త్సవానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు దరువు అంజన్న హాజరైనారు, మరియు కుత్బుల్లాపూర్ ప్రజా జ్యోతి ఇంచార్జ్ వాసాల బాలరాజ్ పటేల్ జ్యోతి ఇంచార్జ్ జోగు వెంకట్, జనం న్యూస్ సాయిరాజ్, భువనేశ్వరుడు మరియు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

## తంగడపల్లిలో ఉచిత వైద్య శిబిరం

చేవెళ్ల నవంబర్ 03(ప్రజా జ్యోతి):

చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో శ్రీ సత్య సాయి సేవ సమితి శివం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరంలో బ్లడ్ టెస్ట్ బీపీ షుగర్ కంటి పరీక్షలు చేశామని అన్నారు. టెస్టులు నిర్వహించి దానికి తగిన వైద్యం చేసి ఉచిత మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తయ్య పాల్గొని మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల సత్య సాయి సేవ సమితి వారికి అభినందనలు తెలిపారు. తంగడపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

## ఎస్బిఐ వినియోగదారుల సేవా కేంద్రం ప్రారంభించిన ఎంఈఓ



సంగారెడ్డి నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

మండల కేంద్రమైన రాయికోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని మండల విద్యాధికారి వి. అంజయ్య రిబ్బెన కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం శుభసూచికమన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. వినియోగదారులకు ఈ సేవా కేంద్రంలో నూతన జన్ ధన్ అకౌంట్, అన్ని బ్యాంకు ఖాతాల నగదు జమ, బదిలీతో పాటు ఆధార్ నెంబర్లతో నగదు విత్ డ్రా చేసుకునే సౌకర్యం, బీమా పాలసీలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో నిర్వాహకులు జి. గోపాల్, మాజీ వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం, మాజి సర్పంచ్ నాగార్జున, స్థానికులు సోన్నాయిల రవి,అల్గొల్ రాజు, నర్సింలు, శీను, ఖధీర్, ప్రకాష్ రెడ్డి, జహీర్, లింగం, పెంటయ్య, సాయిరాం తదితరులు ఉన్నారు.

## ఘనంగా విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం



శామీర్ పేట్, నవంబర్ 03,(ప్రజాజ్యోతి)

శామిర్ పెట్ విద్యుత్తు ఉపకేంద్రం వద్ద ఘనంగా విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం జరిగింది. ఆదివారం మండల కేంద్రంలోని శామిర్ పేట విద్యుత్తు ఉపకేంద్రం వద్ద ఏ డి ఈ అశోక్ రావు ఆధ్వర్యంలో విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్తు సమస్యలు పరిష్కారానికి సదస్సు ఏర్పాటు చేసి వినియోగదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏ డి ఈ మాట్లాడుతూ... శామిర్ పేట సెక్షన్ పరిధిలో 5 అర్జీలు వచ్చాయని అందులో 3 ఎక్కువ బిల్లు వస్తున్నాయని, బొమ్మరాసిపేట లో ఒక ట్రాన్స్ ఫార్మర్, మందాయిపల్లిలో ఒక కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా అలియాబాద్ సెక్షన్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగకుండా లైన్ ఏ బి స్విచ్చులు ఏర్పాటు చేయాలని అంతేగాక సింగిల్ ఫేజ్ లైన్ స్థానంలో 3ఫేజ్ లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి తన అర్జీని అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శామిర్ పేట ఏ డి ఈ అశోక్ రావు, శామిర్ పేట ఏ ఈ రాఘవేందర్ రావు , అలియాబాద్ ఏ ఈ వెంకట నారాయణ, సబ్ ఇంజనీర్లు శ్రీధర్, దీనకర్, స్టాఫ్ పాల్గొన్నారు.

# అన్నీ మతాలు, కులాలు ఒక్కటే అనే విషయాన్ని గుర్తించి మతసామరస్యంతో ముందుకు వెళ్లాలి...

**-ప్రజా ప్రతినిధిగా మొదటి ప్రస్థానం హైదర్ నగర్ లో మొదలయ్యింది...**

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :

హైదర్ నగర్ గ్రామ పరిధిలోని దర్గా వద్ద ముస్లిం మైనార్టీ ప్రజలు పెద్దయెత్తున నిర్వహించిన గ్యార్వీ వేడుకల్లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పర్థనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని అన్నీ మతాలు, కులాలు ఒక్కటే అనే విషయాన్ని గుర్తించి మత సామరస్యంతో అందరూ ముందుకు వెళ్లాలని అన్నారు. అన్నీ మతాల సారం ఒక్కటేనని, ఒకరికి ఒకరూ ప్రేమ ఆప్యాయతలతో సహాయపడుతూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. హైదర్ నగర్ ప్రాంతం తనకు రాజకీయంగా పుట్టినిల్లు వంటిదన్నారు. ప్రజా ప్రతినిధిగా మొదటి ప్రస్థానం హైదర్ నగర్ లో మొదలయ్యిందని అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందటం జరిగిందన్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపించిన హైదర్ నగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేసినట్లు తెలిపారు. శ్మశాన వాటికలకు, పాఠశాలలకు, ప్రార్థన స్థలాల కోసం భూములను ఆరోజుల్లోనే ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మొహమ్మద్ గౌసుద్దీన్, గొట్టిముక్కల బాస్కర్ రావు, స్థానిక నాయకులు కలీమ్, నక్క శ్రీనివాస్, న్యాయవాది శ్రీకాంత్, నర్సింగరావు, వెంకటేష్, సలీమ్, మహిళ నాయకురాలు జుబేదా బేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయి...

**-కరాటే క్రీడా శారీరక దారుఢ్యానికి ప్రతీక...**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**




కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి లోని శ్రీ పుల్లారి నారాయణదాస్ కల్యాణ మండపం లో జరిగిన 5వ నేషనల్ లెవల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు, తాయిక్ వండ్ ఛాంపియన్ షిప్ 2024 కాంపిటీషన్ కార్యక్రమంలో కర్ణాటక, మహారాష్ట్ర, బెంగళూరు, ముంబాయి, తెలంగాణ లోని నాగర్ కర్నూల్, వరంగల్, పెద్ద పల్లి జిల్లాల నుండి 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నీయుద్ధ లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు టి.సంతోష్ కుమార్ ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబరించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మేడల్స్, బహుమతులు సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో షీ టీం లక్ష్మి, రుద్రమ దేవి, సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, రవి, శ్రీధర్, సత్య శంకర్ తదితర మాస్టర్లు, అకాడమీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కిరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలతో వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది...

**-విద్యుత్ స్తంభాలను తొలగించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలి...**

**-రామకృష్ణ సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి...**




కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :

రోడ్లకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాహనదారులకు ట్రాఫిక్ జామ్ నుండి విముక్తి కలిగించాలని వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆదివారం కేపీహెచ్బీ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ విద్యుత్ మేడ్చల్ జిల్లా చీఫ్ ఇంజనీర్ డి ఈ, కూకట్ పల్లి ఏడిఈ, కూకట్ పల్లి ఏ ఈ చైతన్య, లైన్మెన్లు ఇతర ఉన్నత అధికారులు హాజరై వినియోగదారుల సూచనలు అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మా యొక్క కాలనీలో ఏఈ చైతన్య ఆధ్వర్యంలో చెట్ల కొమ్మలు, కొత్త విద్యుత్ స్తంభాలు, వివిధ కేబుల్ లైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కాలనీలో మరి కొన్ని కేబుల్ వైర్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రోడ్ల వెంబడి ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి రోడ్లు సౌకర్యంగా ఉంటుందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఉషా ముల్లపూడి రోడ్ లో రోడ్డుకి ఇరువైపులా విద్యుత్ స్తంభాలు రోడ్డుపైన ఉండటం వలన ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయము ఏర్పడుతుందని, వెంటనే అధికారులను రోడ్డుపై ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించి, కాలనీలో కేబుల్ వైర్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు





**-సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం తూకం వేయాలి**
**-కొనుగోలు కేంద్రానికి రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చేలా చూడాలి**
**-అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్ లు సిద్ధంగా ఉంచాలి**

సంగారెడ్డి , నవంబర్ 3 , ప్రజా జ్యోతిని ప్రతినిధి :-

రైతుల ధాన్యం సీరియల్ ప్రకారం తూకం వేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఆదివారం కంది మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల సీరియల్ రిజిస్టర్ కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకురాగానే రైతుల వివరాలు సీరియల్ ప్రకారం రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆ ప్రకారమే రైతుల ధాన్యం తూకం వేయాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తుర్పార బట్టి యంత్రాలు అకాల వర్షాలకు ధాన్యం పడకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉండాలన్నారు. తాలు తప్ప, చెత్త రాకుండా రైతులు తమ పంటలను కోత కోసే సమయంలో మిషిన్ (రేవల్యూషన్స్ పర్ మినిట్) 18 కన్నా ఎక్కువగా ఉండేలా సర్దుబాటు చేయాలని పేర్కొన్నారు. మిషిన్ 18 కంటే తక్కువగా ఉంటే పంట సరైన రీతిలో కోతకోబడకుండా సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి మిషిన్ సరైన విధంగా ఉండటం రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నప్పుడే తూకం వేయాలని సూచించారు. అధిక తేమ ఉన్న ధాన్యాం నాణ్యత కోల్పోతుందన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని మిల్లులకు తరలించగానే వివరాలను ట్యాబ్ లలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల తో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ కలెక్టర్ వెంట ఉన్నారు.

# 15వేల కిలోమీటర్ల మహా పాదయాత్రకు సిద్ధం






**- రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహారాజ్**

ఇబ్రహీంపట్నం,నవంబర్ 03 (ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ప్రజా సమస్యలు పరిష్కరించాలని రేవంత్ రెడ్డిప్రభుత్వంపై ప్రజాయుద్ధం చేయడానికి ధర్మసమాజ్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా 15,000 కిలోమీటర్ల పాదయాత్రను చేపడుతున్నట్లుగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రకటించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఆదిభట్లలో కేబి అర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యం రావాలని రాష్ట్ర వ్యాప్తంగా 2025జనవరి 5న ఆదిలాబాద్ నుంచి తాను మహా పాదయాత్ర ను ప్రారంభించి మూడున్నర సంవత్సరాలు 2028 వరకు కొనసాగిస్తామన్నారు. గతంలో పదివేల కిలోమీటర్ల స్వరాజ పాదయాత్రగా చేపట్టి ధర్మసమాజ్ పార్టీని ప్రకటించుకున్నట్లుగా తెలిపారు. బీసీ ఎస్సీ ఎస్టీ అనగారిన ప్రజలకు ఉచితంగా విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లును సాధించేవరకు పోరాడుతామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారంటీలు ప్రకటించి 420 హామీలిచ్చి అడ్డదారిన అధికారంలోకి వచ్చి నియంత పాలన కొనసాగిస్తుందన్నారు. నాడు బిఆర్ఎస్ నేడు బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని రాజ్యాంగ వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తున్నాయని ఆరోపించారు. అందుకే ధర్మ సమాజ్ పార్టీ ఈ తెలంగాణలోని అగ్రకుల పార్టీలపై రాజకీయ యుద్ధం చేసి అణగారిన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు దుర్గా ప్రసాద్, అన్నెల లక్ష్మణ్, హరీష్ గౌడు, వినోద్ యాదవ్ , రాఘవేంద్ర ముదిరాజ్, రెహమాన్, సుమన్, శ్రీకాంత్, హరప్ప శివన్ , కార్తీక్ ఆయా జిల్లా అధ్యక్షులు పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ధర్మ సమాజ్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ధర్మ పోరాటం చేయాల్సిందే హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య :అణగారిన వర్గాలకు అన్యాయం చేస్తున్న ఈ రాజకీయ పార్టీలు పాలకులపై న్యాయపోరాటమే కాదు ధర్మపోరాటం చేయాల్సిందేనని హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన ధర్మసమాజ్ పార్టీ ప్లీనరీ సందర్భంగా ఏర్పాటు చేసిన బీసీ ఉద్యమం విద్యా వైజ్ఞానిక సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామాల్లో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు రక్షణగా ధర్మ సమాజ్ పార్టీ ఉండాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు వర్గీకరణ అవసరమని అవీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు కేవలం రాష్ట్రాలు మాత్రమే చేయాలనడం సరికాదని కేంద్రం రాష్ట్రం రెండింటికి వర్గీకరణ విషయంలో పూర్తి బాధ్యత ఉందన్నారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లలో ఒక పద్ధతి ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లకు మరో పద్ధతి అనుసరించడం బాధాకరమన్నారు. ప్రముఖ విద్యావేత్త వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పేదలను విద్యకు దూరం చేసిన పాలకులు మనకు అవసరమా అని ఆరోపించారు. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయులు లేకపోవడం వసతులు లేకపోవడం భవనాలు లేకపోవడం ఆ పిల్లలను వెలివేయడమేనని అగౌరవపరచడమే అన్నారు. విద్యతోనే విముక్తిని అన్నారు. విద్యా వైద్యంపై పలు అంశాలను క్లుప్తంగా ఆయన వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశారదన్ మహారాజ్ మాజీ చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య , వెంకటరెడ్డి లను భారత రాజ్యాంగ పుస్తకాలను బహుకరించి సత్కరించారు.

## ఉత్తమ కోర్ట్ కానిస్టేబుల్ గా అవినాష్ ఎంపిక



(ప్రజాజ్యోతి నవంబర్03/తలకొండపల్లి)

తలకొండపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన అవినాష్ కుమార్ 2024 సంవత్సరముకు గాను ఉత్తమ కోర్ట్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యాడు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనరేట్లో శనివారం జరిగిన సమావేశ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. 2011 బ్యాచ్ కి చెందిన అవినాష్ గత మూడు ఏళ్లుగా తలకొండపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నాడు.పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన రెండు మర్డర్ కేసుల్లో తదితర ఒకటి వరకట్న హత్య కేసులో నిందితులకి జీవితకాల శిక్ష పడేలా తన వంతు కృషిచేసిన అవినాష్ కుమార్ సేవలను గుర్తించి ఉత్తమ కోర్ట్ కానిస్టేబుల్ గా ఎంపిక చేసి ప్రశంస పత్రం అందించారు.ఈ సంవత్సరము గాను సైబరాబాద్ కమిషనరేట్లో తలకొండపల్లి పోలీస్ స్టేషన్ సంబంధించిన కేసులలో నిందితులకు శిక్ష పడే విషయంలో తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ప్రథమ స్థానంలో ఉన్నది అనితలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ.శ్రీకాంత్ తెలిపారు.

## ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న పదిమందిపై కేసు నమోదు...

మనోహరాబాద్, ( తూప్రాన్ )నవంబర్ 03 ( ప్రజా జ్యోతి)

మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా ఐదు టిప్పర్ లారీల ద్వారా పదిమంది వ్యక్తులు మట్టి తరలిస్తున్నారని సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి ఐదు టిప్పర్ లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ మట్టి రవాణా చేస్తున్న పదిమంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తూప్రాన్ ఎస్సై శివానందం తెలిపారు.

# జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

కొడంగల్ నవంబర్ 3 ప్రజా జ్యోతి న్యూస్ :

జీవితంపై విరక్తితో ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు కోడంగల్ మున్సిపల్ లోని కలాల్ వాడికి చెందిన పార్వతమ్మ కుమారుడు ప్రసాద్ (43) శనివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో కుటుంబ కలహాల కారణంగా జీవితం పై విరక్తితో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు, పార్వతమ్మకు నలుగురు సంతానంకగా పెద్ద కుమారుడు ప్రసాద్ కు మొదటి భార్య లలిత అనారోగ్యంతో మరణించడంతో, సేడం తాలూకా అడికే గ్రామానికి చెందిన సురేఖను రెండో వివాహం చేసుకున్నాడని వీరిద్దరికి ఒక కుమారుడు జన్మించినట్లు తెలిపారు, కుటుంబ కలహాలతో భార్య సురేఖ తల్లి దగ్గర అడికే గ్రామంలో ఉండడంతో ప్రసాద్ గత నెల 31న తన భార్య ను చూసేందుకు అడికే గ్రామానికి వెళ్లి చూసి కోడంగల్ కు తిరిగి వచ్చినట్లు తెలిపారు, జీవితంపై విరక్తితో శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు, మృతుడి తల్లి పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



రాయపోల్/ దౌల్తాబాద్ నవంబర్ 3 ప్రజా జ్యోతి

దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ కరెంటు షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధమైన అర్జున్ కుటుంబానికి అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గాజులపల్లి గ్రామంలో ఇటీవల కరెంట్ షాక్ తో ఇల్లు దగ్ధం కావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధమైన విషయాన్ని బాధ కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడం పట్ల ఆయన తీవ్ర విచారణ వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఇల్లు దగ్ధమైన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి సహాయం అందే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అప్ప వారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొల్లి చంద్రం, మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు నర రాజేందర్, నాయకులు పంజా స్వామి, అంజి తదితరులున్నారు..

## తేనటీగల దాడిలో గొర్లకాపరి మృతి

జగదేవ్ పూర్ బీ నవంబర్03(ప్రజాజ్యోతి)



తేనటీగల దాడిలో గొర్ల కాపరి మృతి చెందిన విషాదకరమైన సంఘటన ఆదివారం సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బోకర్ల బాలయ్య (45) అనే వ్యక్తి గొర్లకాపరిగా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఉదయం 10 గంటల సమయంలో ఇంటి వద్ద ఉన్న జీవాల మేత కోసం గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఒక చెట్టుకు కొమ్మలు తెంపుతుండగా అకస్మాత్తుగా ఆ చెట్టుకు ఉన్న తేనటీగల గుంపు బాలయ్యను చుట్టుముట్టాయి. దీంతో బాలయ్య గ్రామంలోకి పరుగులు పెట్టి ఒక ఇంటిలోకి దూరినప్పటికీ తేనటీగలు వదిలిపెట్టకుండా కరవడంతో పలువురు గ్రామస్థులు గడ్డితో మంటలు పెట్టి పొగ ద్వారా తేనటీగలు వెళ్లిపోయేలా చేశారు. కాగా అప్పటికే అపస్మారక స్థితిలోకి వెళ్లిన బాలయ్యను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వంటిమామిడిలోని ఆర్ వీఎం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు.

# పంచాయతీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

-బుస్స చంద్రయ్య డిమాండ్

కొడంగల్ నవంబర్ 3 ప్రజా జ్యోతి న్యూస్ :



గ్రామ పారిశుద్ధ్య కార్మికులు గా పనిచేస్తున్న పంచాయతీ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య హాజరై మాట్లాడుతూ,పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేసేవరకు వారి పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటామని ఆయన అన్నారు. పంచాయతీ సిబ్బంది కి కనీస వేతనం అమలు చేసి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నెలనెలా వేతనాలు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో జమచేయాలని,వయస్సు పైబడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించి, పింఛన్ సౌకర్యం కల్పించాలని,సిబ్బంది లో ఎవరైనా మరణించినట్లైతే మృతుని కుటుంబానికి 50 వేల రూపాయలు అంత్యక్రియలకు అందించాలని,మృతుని కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది మండల కార్యదర్శి కుర్మాని సాయిలు, మ్యాతరి రాములు, సుమిత్ర, నారాయణ, దస్తప్ప, వీరప్ప, అనంతయ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# హిందూ ధార్మిక సమితి పరిగి ఆధ్వర్యంలో కార్తీకమాస దీపోత్సవ సత్సంగం





-ముఖ్య అతిథిగా ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, డాక్టర్ భాస్కరయోగి

పరిగి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):

జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక వక్త వారి ఆధ్వర్యంలో సత్సంగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అసెంబ్లీ జైంట్ ఫ్లోర్ లీడర్ ముఖ్యఅతిథిగా విశేషమైన కార్తీక మాస శివ పూజలో పాల్గొని దీపారాధన చేసి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాలు అశాశ్వతమని ఈ దేశంలో కుటుంబ ఆధారంగా జీవితాన్ని గడపాలని భారతీయ జీవిత విధానంలోనే మూలాలు చాలా గొప్పవని అవి ఆచరించే విధానం ఈ యొక్క సత్సంగం ద్వారా అందరూ ఆచరించాలని కోరారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు వికారాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాల ఆధ్యాత్మిక వేత్తలు అచలతత్వ గురువులు మాతలు ఈ కార్యక్రమంలో భాగంగా కార్తిక వనభోజనాలు చేస్తూ ఒకరికొకరు యోగి చెప్పిన ప్రవచనాన్ని ఆకలింపు చేసుకొని కుటుంబ జీవనాన్ని అభివృద్ధి చేసుకొని సంతోషంగా జీవించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవ రెడ్డి, బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు, సిద్ధాంతి పార్థసారథి, కరణం ప్రహ్లాద రావు, మిట్ట పరమేశ్వర్ రెడ్డి, శివరాజు, కేపీ రాజు, వెంకటయ్య గౌడ్, పెంటయ్య గుప్తా, వి రాము యాదవ్, జి బాలకృష్ణారెడ్డి విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు న్యాయం.

- దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

రాయపోల్ నవంబర్3 ప్రజా జ్యోతి.



కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండలం రామారం గ్రామానికి చెందిన 40 మంది వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్, దుబ్బాక నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య ఆధ్వర్యంలో దుబ్బాక ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఆయన నివాసంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి, పార్టీలు పేద ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని, బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో పేద ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల రుణమాఫీ 500 రూపాయలకే గ్యాస్ మహిళలకు ఉచిత ప్రయాణం అర్హులైన వారికి ఉచిత విద్యుత్తు అందించడం జరుగుతుందన్నారు అంతే కాకుండా గృహ మహాలక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలకు అమలు చేస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు అందుకే ఆ పార్టీ ని పక్కకు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎంచుకున్నారన్నారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తొగుట నవంబర్03 (ప్రజా జ్యోతి ) :

మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన బి ఆర్ ఎస్ యూత్ లీడర్ పిట్ల వెంకటేష్ ఆదివారం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గృహప్రవేశ సంబరాల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, తగరం అశోక్, నాయకులు వేల్పుల స్వామి, బండారు స్వామి గౌడ్, పిట్ల వెంకటయ్య, పొత్కుల బాలేష్, ఈదుగాళ్ల పర్శరాములు, తడ్క నర్సింహారెడ్డి, ఎంగలి నరేందర్, అజాం, ప్రభాకర్ రెడ్డి, బెజ్జనమైన శ్రీనివాస్, ఎర్రోళ్ల చంద్రం, సుతారి రాంబాబు, బాలేష్, షాదుల్, పోచయ్య, మహేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు..

# క్రీడాకారులకు సంపూర్ణ సహకారం అందిస్తా

**-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

ఇటీవల వికారాబాద్ లో జరిగిన 68 వ రాష్ట్రస్థాయి ఎస్. జి. ఎఫ్ తైక్వాండో పోటీలలో సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అండర్ 14 విభాగంలో పి పురందర అండర్ 20 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ ఎం పునీత్ రెడ్డి అండర్ 29 కేజీల విభాగంలో సిల్వర్ ఈ. నిశాంత్ అండర్ 32 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్ మరియు టీ. తనీష్ వినయ్ అండర్ 41 కేజీల విభాగంలో బ్రాంచ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను ఆదివారం క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అభినందించారు. గోల్డ్ మెడల్ సాధించిన పి.పురందర ఈనెల 8 నుండి 12 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విదిషలో జరిగే 68వ జాతీయస్థాయి ఎస్. జి .ఎఫ్. తైక్వాండ పోటీలకు ఎంపికైన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేకంగా



అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చేర్మెన్ కడవెర్గు రాజనర్స్ , సూడా మాజీ చేర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ మార్కెట్ చేర్మెన్ పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు

# సర్వే పేరుతో పాఠశాలలు మూసివేయడం సరికాదు

**- తపస్ రాష్ట్ర కార్యదర్శి సింగోజు జనార్ధన్**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

సమగ్ర కుల గణన పేరుతో మూడు వారాలపాటు పాఠశాలను మూసివేసి, సర్వే నిర్వహించడం విద్యా ప్రమాణాలను పాతరేయడం లాంటిదని, ప్రభుత్వం పునరాలోచించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగోజు జనార్ధన్ అన్నారు.జిల్లా కేంద్రం లోని శిశు మందిర్ లో శనివారం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధర్మ గ్రహ దీక్ష సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మాత్రమే సర్వే విధులను అప్పగించడం సరికాదని, అందరు ఉపాధ్యాయులకు సర్వే విధులను కేటాయించి తక్కువ సమయంలో కుల గణన పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణనకు తమ మద్దతు తెలియజేస్తున్నామని, కానీ ఆ కుల గణన చేసే విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయులందరికీ సర్వే విధులు కేటాయించి సగం మందితో ఒకరోజు, మిగతా సగం మందితో మరుసటి రోజు కుల గణన నిర్వహిస్తే పాఠశాలలను మూసివేయాల్సిన అవసరం లేదని, దాని మూలంగా విద్యార్థులకు ప్రతిరోజు పాఠశాలలు ఉంటాయని అన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు నిర్వహించిన సమావేశంలో తెలిపిన అభిప్రాయాలను పక్కనపెట్టి, ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసేటటువంటి విధంగా చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. ఉపాధ్యాయులు కుల గణన చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, విద్యార్థుల సంక్షేమం కోసం కూడా ఆలోచిస్తున్నామని, విద్యార్థుల సంక్షేమమే ఉపాధ్యాయుల సంక్షేమంగా భావించి, అందరికీ కేటాయిస్తే పాఠశాలను మూసివేయకుండా తక్కువ



సమయంలోనే కుల గణన పూర్తి చేస్తామని అన్నారు. ఇదే నెల చివరి వారంలో న్యాస్ పరీక్ష కూడా ఉందని జాతీయ స్థాయిలో విద్యార్థుల విద్యా ప్రమాణాల నిర్ధారణ కోసం నిర్వహించే ఈ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయాల్సిన ఈ సమయంలో మూడు వారాలపాటు ఉపాధ్యాయులకు సర్వే విధులను కేటాయించి, ఒంటిపూట బడులను నడపడం సరికాదన్నారు. దీని మూలంగా జాతీయస్థాయిలో తెలంగాణ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పడిపోతాయని, మన రాష్ట్రం జాతీయ స్థాయిలో వెనుకబడి పోయే అవకాశం ఉందని అన్నారు. సర్వే మధ్యాహ్నం పూట నిర్వహించాలని చెప్పడం కూడా సరి కాదని, ఆ సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కూలీలు ఎవరు అందుబాటులో ఉండరని అన్నారు. కుల గణనను అనుకూల సమయంలో నిర్వహిస్తూ, విద్యాబోధనకు ఏ విధమైన ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీధర్, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యాదవులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్03:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవులు జరుపుకునే సదరు పండుగను అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు మద్దూరు మండల కేంద్రంలో జరిగిన యాదవ సంఘం సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బల్ల యాదగిరి పటేల్ మాట్లాడుతు తరతరాలుగా యాదవులు జరుపుకునే సదర్ పండుగను అధికారికంగా నిర్వహించేందుకు ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న యాదవుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా యాదవుల అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు.కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతి రెడ్డి యాదవుల అభివృద్ధికి కృషి చేస్తున్న నంబ పట్ల సమావేశంలో పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



సమావేశంలో తాలూకా యాదవ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్, తెలుగు ఉపన్యాసకులు సౌట రాములు యాదవ్,గీతాంజలి వెంకటయ్య యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు మల్లేష్ యాదవ్,నాగులు యాదవ్,పకీరప్ప యాదవ్, నర్సింలు యాదవ్,కనుకప్ప యాదవ్,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# 5న జరిగే ఛలో హైదరాబాద్ జయప్రదం చేయాలి

**-ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్**

**సిద్దిపేట ప్రజాజ్యోతి:**

ఈ నెల 5 న జరిగే ఛలో హైదరాబాద్ లో జరిగే ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సమావేశం జరగనుందని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్చార్జి సిద్ది రాజమల్లయ్య తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. 5 న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా లోని మాదిగ, మాదిగ ఉపకులాల సంఘాల ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకన్న, జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ, ఉపాధ్యక్షులు జంగాపల్లి సాయిలు, జిల్లా కార్యదర్శి కాసర్ల నరసింహులు, జిల్లాస్టూడెంట్ ఫెడరేషన్ కన్వీనర్ లింగాల మహేష్, జిల్లా కమిటీ సభ్యులు దండు రాజు, అక్కన్నపేట్ భూంపల్లి మండల అధ్యక్షుడు యాదగిరి,కాసర్ల నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల వేళలో కులగనన ఉపాధ్యాయులచే చేయించొద్దు

**చిన్నకోదూర్, నవంబర్ 3(ప్రజా జ్యోతి):**



కులగణనను పాఠశాలల వేళల్లో ఉపాధ్యాయులచే చేయించొద్దు. పిల్లలను స్కూల్లో వదిలిపెట్టి వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. తల్లితండ్రులు ఈ సందర్భంగా ఎస్ .జి .టి .రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పానుగంటి నర్సింహ చారి మాట్లాడుతూ మధ్యాహ్నం విద్యార్థులను ఇండ్లకు వదిలిపెట్టడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని తల్లితండ్రులు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం వరకు కూడా బోధన సక్రమంగా సాగదు మొన్నటి వరకు దశ సెలవులు ఇప్పటివరకు. ఈ సెలవుల ఇంకా ఎప్పుడు బోధన జరిగేదెట్ల.. వాపోయారు. ప్రాథమిక విద్య పూర్తిగా దెబ్బతింటుందని సంవత్సరం వచ్చే సంవత్సరం ఈఎఫ్ఫెక్ట్. కచ్చితంగా అడ్మిషన్ల పైన అంపశయ్య మీద నడుస్తున్న ప్రాథమిక విద్య పాతాళానికి పోవడం ఖాయం .రెండు మూడు రోజుల్లో పూర్తిగా సెలవులు ఇచ్చి అందరూ ఉపాధ్యాయులకు డ్యూటీ వేస్తే తొందరగా పూర్తి చేస్తే ఎవరికి ఇంత ఇబ్బందులు కలగవని ఆవేదన వ్యక్తం చేశారు.

# అకాల వర్షాలకు తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

**చిన్నకోదూర్,నవంబర్ 3 (ప్రజా జ్యోతి):**



మండల పరిధి రామునిపట్ల ,ఇబ్రహీంనగర్, కస్తూరి పల్లి ఆయా గ్రామాలలోని కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు ఉన్నట్లు తెలిపారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్న మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప అభివృద్ధి పనులు ఎక్కడ ఏమీ లేవు ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే మిగిలిపోయాయని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటిని రైతులకు న్యాయం చెయ్యాలని అన్నారు.

# డెంగ్యూ తో తొమ్మిదో తరగతి విద్యార్థి మృతి

జడ్చర్ల నవంబర్ 03 (ప్రజా జ్యోతి)

డెంగ్యూ దోమ కాటుకు 9వ తరగతి విద్యార్థి సందీప్ అనే చికిత్స పొందుతూ మృతి చెందగా అతని తమ్ముడు సంతోష్ డెంగ్యూతో పోరాడుతున్న ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. మిడ్జిల్ మండలం బైరంపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం, రాఘవేణి దంపతులు గత కొన్ని ఏళ్ల క్రితం జడ్చర్ల మున్సిపాలిటీలోని రంగారావు తోట లో స్థిరపడ్డారు వీరికి ఇద్దరు కుమారులుగా పెద్ద కుమారుడు సందీప్ జడ్చర్ల పట్టణంలోని పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు అదే పాఠశాలలో అతడి తమ్ముడు సంతోష్ ఏడవ తరగతి చదువుతున్నారు గత మూడు రోజుల నుండి సందీప్ కు జ్వరం ఉండగా సాధికంగా వైద్యం చేపించుకుంటూ పాఠశాల కు వెళ్లి వచ్చాడని జ్వరం తీవ్రత అధికంగా ఉండడంతో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని నేహా సంక్షేమ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేరగా రక్త కణాలు పూర్తిగా తగ్గిపోయి పరిస్థితి విషమించి ఆదివారం ఉదయం సందీప్ మృతి చెందాడు కాగా అతని తమ్ముడు సంతోష్ కూడా డెంగ్యూ నిర్ధారణ అయి అదే ఆసుపత్రిలో డెంగ్యూతో పోరాడుతున్నాడు. ఈ ఘటన జడ్చర్ల మున్సిపాలిటీలో ఒకసారిగా కలకలం రేపింది మున్సిపాలిటీలో పరిశుద్ధం లోపించి దోమల బెడద అధికమైందని అయినా మున్సిపల్



అధికారులు సరిగా పట్టించుకోకపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు జడ్చర్ల పట్టణంలో డెంగ్యూ మరణం నమోదు కావడంతో వైద్యాధికారులు అప్రమత్తమై పలు కాలనీలో బ్లీచింగ్ పౌడర్ చదవడంతో పాటు ఫీవర్ సర్వే చేపట్టారు.

# వైభవంగా సహస్ర గాయత్రి హోమం

నాగర్ కర్నూల్ నవంబర్ 03 ( ప్రజాజ్యోతి )

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలోని జే.శివరాములు-బేబీ దంపతుల స్వగృహంలో ఆదివారం సహస్ర గాయత్రి యజ్ఞ సమితి ఆధ్వర్యంలో గాయత్రి మహా యజ్ఞం కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ అధ్యక్షుడు కటకం విజయకుమార్ తెలిపారు.భక్తుల కోరిక మేరకు స్వగృహంలో గాని దేవాలయాలలో గాని సహస్ర యజ్ఞ సమితి వారి ఆధ్వర్యంలో ఉచితంగా సహస్ర గాయత్రి యజ్ఞం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.భక్తులు పూజా సామాగ్రి వెంట తెచ్చుకోవాలని,హోమాలు నిర్వహించడంతో భగవంతుని కృపాకటాక్షాలతో పాటు ప్రకృతికి విశేషంగా తోడ్పాటు అవుతుందని ఆయన అన్నారు.ఇతర వివరాలకు 9440205792లో సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మిడిదొడ్డి శివశంకర్, చంద్రశేఖర్,



ఆకారపు ఫణి కుమార్, శ్రీనివాసులు, గిరి కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

-అవినీతిపరులని తేలితే జైలుకు పంపిస్తా

-ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

జడ్చర్ల నవంబర్ 03 (ప్రజాజ్యోతి)

అవినీతి అంతమే తన పంతం అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజు జడ్చర్ల నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కొందరు అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అందుకు సంబంధించి విచారణ జరుగుతుందని విచారణలో అవినీతికి పాల్పడినట్లు తేలిన అధికారులను ఊరికే వదులబోనని,వారిని జైలుకు పంపుతానని హెచ్చరించారు. బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు విషయంలో అవినీతి జరిగినట్లుగా ఆరోపణలు వచ్చిన వెంటనే తాను విచారణకు ఆదేశించానని,విచారణ పూర్తి అయిన వెంటనే అవినీతికి పాల్పడిన అధికారిని జైలుకు పంపుతానని ఆయన తెలిపారు. ఈ విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు అవినీతికి పాల్పడలేదని, అందువల్ల వారు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ. 50 కోట్లు మంజూరు అయ్యాయని అందులో రూ.25 నుండి రూ.30 కోట్లు నవాబుపేట మండలంలో రోడ్ల నిర్మాణానికి కేటాయిస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. మండలంలోని గిరిజన తండాలకు బిటి రోడ్లు నిర్మించి గిరిజనులకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పిస్తామని ఆయన అన్నారు. మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో 133 కెవి సబ్ స్టేషన్ మంజూరి కోసం కృషి చేయడం జరుగుతుందని ఆ సబ్ స్టేషన్ ఏర్పాటు అయితే రాబోయే 20



సంవత్సరాలు మండలంలో విద్యుత్ సమస్య ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. జడ్చర్ల నియోజక వర్గానికి మంజూరైన మినిస్టేడియం స్థలాభావం వల్ల జడ్చర్ల పట్టణంలో ఏర్పాటు చేయడానికి వీలుకాని పక్షంలో నవాబుపేట మండల కేంద్రంలో దానిని ఏర్పాటు చేసి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు మండల పరిధిలోని తూక్య తండాలో ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణపు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కొల్లూరులో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

# లోక కళ్యాణార్థం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

-ఘనంగా నిర్వహించిన ఇసమియా బజార్ ఆర్య వైశ్య సంఘం



ముషీరాబాద్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :

కార్తీక మాసం సందర్భంగా హైదరాబాద్ కోఠి ఇసామియా బజార్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక శ్రీ రామసహిత సత్యనారాయణస్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛణల మధ్య సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో 117 జంటలు పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం , మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేసేందుకు ప్రతి ఏటా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమిరిశెట్టి అనిల్ కుమార్ తెలిపారు.

# గోర్బోలిని(లంబాడి భాష)గా నమోదు చేయించుకోవాలి

-లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు భూక్యా రాజు నాయక్

ముషీరాబాద్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కుల జనాభా గణనకాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో సీరియల్ నెంబర్ 10 లో మాతృభాష ఏది అనే ప్రశ్న ఉందని, సిరియల్ నెంబర్ 10 అందులో 4 వ నెం. లంబాడి భాష(గోర్ బోలి) భాష మాట్లాడే ప్రతి ఒక్కరు తప్పని సరిగా మాతృభాష గోర్బోలిని(లంబాడి భాష)గా నమోదు చేయించుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా కన్వీనర్ భూక్యా రాజు నాయక్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గోర్బోలి లంబాడి మాతృభాష అయిన గోర్ బోలి భాష ని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మీ మాతృభాష ఏది అని ఉన్న సీరియల్ నెంబర్ 10 లో నాలుగో నంబరు లంబాడి భాష గోర్ బోలిని నమోదు చేయించుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో భాషనే ప్రాధాన్యతగా ఉంటుంది కనుక ప్రతి ఒక్కరు మీ ఇంటి దగ్గరికి వచ్చిన జనాభా గణకాల అధికారికి మాతృభాష లంబాడి భాష గోర్బోలి అని నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మత్స్య శాఖ గ్రామ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్03:

నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు కొత్తపల్లి పల్లి మండల పరిధిలోని నిడిజింత గ్రామానికి విజయ్ మత్స్యశాఖ గ్రామ అధ్యకుడు సూర్య మద్దూరు మండల రిపోర్టర్ అదేవిదంగా సిఎం రేవంత్ రెడ్డి వీరాభిమాని జన్మదిన సందర్భంగా నారాయణ పేట జిల్లా కేంద్రంలో పటేల్ శీను 13 వర్డు కౌన్సిలర్ వెంకట్రాములు నర్సింహ పేట ల్యాబ్ టెక్నీషియన్ అధ్యక్షుడు నర్సింహ మేస్త్రి గంగు టిప్పర్ యునియన్ ప్రసిడెంట్ భగవంతు భాను ప్రకాష్ మద్దూరు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు గుళ్ళ రవికుమార్ సాయిలు తదితరులు కేక్ కట్ చేసి పూలమాలలు తో ఘనంగా సత్కరించారు

# మృతి చెందిన కుటుంబాన్ని పార్టీ పరంగా ఆదుకుంటాం





**– మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్**

**నాగర్ కర్నూల్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండలం పరిధిలోని క్యాంప్ రాయవరం గ్రామ మాజీ సర్పంచ్ చిట్టెమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న నాగర్కర్నూల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఏవారాబాద్ ఆదివారం క్యాంప్ రాయవరం మాజీ సర్పంచ్ ఇంటి వద్ద సందర్శించి దశదినకర్మలో భాగంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపుతూ బి ఆర్ ఎస్ పార్టీ తరఫున తమ తరఫున అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన భరోసా కల్పించారు. ఆయన వెంట నాయకులు కేటీ తిరుపతయ్య కుటుంబ సభ్యులు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గువ్వల అదేవిధంగా అచ్చంపేట పట్టణ కేంద్రంలో బికె ప్యాలెస్ లో జరిగిన టీచర్ తిరుపతయ్య కుమార్తె వివాహ మహోత్సవంతో పాటు నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకల్లో ఆదివారం పాల్గొని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ నూతన వధూవరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలుపుతూ నూతన వధూవరులను ఆయన దీవించారు. ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పౌర హక్కుల దినాన్ని నిర్వహించాలి

**-డి హెచ్ పి ఎస్ అధ్యక్షుడు కొమ్ము భరత్**

**నాగర్ కర్నూల్ నవంబర్ 03 (ప్రజా జ్యోతి)**

జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రతి మండలంలో ఏదో ఒక గ్రామంలో ప్రతి మంగళవారం అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అస్పృశ్యత నిర్మూలన కార్యక్రమం చేపట్టాలని,అదేవిధంగా ప్రతి నెల చివరి రోజు పౌర హక్కుల దినం అనగా సంపత్తి భోజనాలు,ఆలయ ప్రవేశాల, అంటరానితనానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ అన్నారు. ఆదివారం తాడూరు మండల పరిధిలోని ఐతోలు గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్న ప్రభుత్వం మాటను నిలబెట్టుకోలేదని,15 ఆగష్టు వరకే రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం అది కూడా నిలబెట్టుకోలేదని ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి దళిత బహుజనులను మోసం చేసిందని ఆయన విమర్శించారు.ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు,



బీసీలకు రుణాలు మంజూరు చేయాలని ఇందిరమ్మ ఇండ్లు,కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని,ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్ర బాలు, భగవంతు, బాలస్వామి, స్వాములు, బహుగుణ, నాగరాజు, నరసింహ, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# ఆటో కారు ప్రమాదంలో మరణించిన శాంతయ్య

**-కారు ఆటో ఢీకొని భర్త మృతి భార్యకు తీవ్ర గాయాలు**

**జడ్చర్ల నవంబర్ 03 (ప్రజా జ్యోతి)**

హైదరాబాద్ టు బెంగళూరు జాతీయ రహదారిపై కారు ఆటో ఢీకొన్న ఘటనలో భర్త మృతి చెందగా భార్య తీవ్ర గాయాలైన ఘటన ఆదివారం సాయంత్రం ద్యూటీ పల్లి వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది ద్యూటీ పల్లి కి చెందిన శాంతయ్య 48 అనే భార్య చంద్రమ్మ కలసి తమ ఆటోలో ద్యూటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో నుండి జడ్చర్లకు బయలుదేరారు ఈ క్రమంలో జాతీయ రహదారి ఎక్కే క్రమంలో బెంగళూరు వైపు నుండి హైదరాబాద్ వెళుతున్న కారు ఆటోను ఢీకొంది ఈ ఘటనలో శాంతయ్య 48 భార్య చంద్రమ్మ తీవ్ర గాయాలయ్యాయి దీంతో ప్రమాదానికి కారణమైన కారులో ప్రయాణిస్తున్న యూపీ కి చెందిన భార్య భర్తలు అదే కారులో గాయపడిన శాంతయ్య చంద్రమ్మ ను చికిత్స నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు వీరిని పరిశీలించిన వైద్యులు శాంతయ్య అప్పటికే మృతి చెంది ఉన్నాడని చంద్రమ్మ కు తీవ్ర గాయాలయ్యాయని మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. తన భార్య చంద్రమ్మ ఓ శుభకార్యంలో పాల్గొనేందుకు



హైదరాబాద్ వెళ్లాల్సి ఉండగా ఆమెను జడ్చర్ల బస్టాండ్లో వదిలిపెట్టడానికి ఆటోలో బయలుదేరక జాతీయ రహదారిపై ప్రమాదం చోటు చేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపారు విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్దకు చేరుకొని బోరున విలపించారు.

## గట్టుపల్ పల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేపీసీ నాయకులు



**(ప్రజాజ్యోతి నవంబర్03/తలకొండపల్లి)**

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుపల్ పల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని మళ్లీ మొదలైన త్రయోదశ రిలే నిరాహార దీక్షలు రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం పరిధిలో మేజర్ గ్రామపంచాయతీ గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని 142వ రోజు రిలే నిరాహార దీక్షలో మండలాన్ని సాధించేవరకు పోరాటాన్ని ఆపేది లేదని జేపీసీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో జేపీసీ చైర్మన్ మోకురాల అశోక్ గౌడ్, జేపీసీ వైస్ చైర్మన్ ఎదుల శరత్చంద్ర, మోకరాల ఆంజనేయులు గౌడ్, మసున వెంకటయ్య సార్ కొమ్ము రమేష్, నాగయ్య గౌడ్, నరసింహ గౌడ్, బండ చంద్రయ్య, జంగయ్య, ఇదమయం, వెంకయ్య, . జంగయ్య, రామకృష్ణ, బాల్ జంగిలి, కృష్ణాజి, కావాలి బాలయ్య, లక్ష్మణ్ నాయక్, భీమ్లా నాయక్, దేవాజి, గోవింద్ జంగయ్య, గోసు, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఉద్యోగులకు సన్మానం



**నాగర్ కర్నూల్ నవంబర్ 03-(ప్రజా జ్యోతి):**

నాగర్ కర్నూలు జిల్లాలో ఇటీవల ప్రభుత్వం నియమించిన ప్రభుత్వ ఉద్యోగాలలో నూతనంగా ఉద్యోగం పొందిన 19 మంది గౌడ ఉద్యోగస్తులకు గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రం లోని లక్ష్మీనారాయణ ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సమాజంలో సేవ చేయుటకు మంచి అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బండి సాయన్న గౌడ్, మధుసూదన్ గౌడ్, రామ్మోహన్, సంజీవ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కల్పనా,శివయ్య గౌడ్, లాల్ కోట వేణుగోపాల్ గౌడ్,సోమ ప్రగతి గౌడ్ లు పాల్గొన్నారు.

## చిన్నారి బాలుడి కుటుంబాన్నిపరామర్శించిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

**(ప్రజా జ్యోతి) వంగూరు నవంబర్ 3**



వంగూర్ గేట్ వద్ద నివాసం ఉంటున్న రమేష్ చిన్న కుమారుడు సత్యదేవ్ ఈరోజు ప్రమాదశాత్తు నీటి సంపులో పడి మృతి చేసిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చిన అచ్చంపేట మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గువ్వల బాలరాజు.

## చండీకమ్మ ఆలయానికి విరాళం అందజేసిన

-మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 03 :

శివంపేట్ మండలంలోని చండి గ్రామ శివారు ప్రాంతంలో కొలువుదీరిన చండీకమ్మ ఆలయ మరమ్మత్తుల కోసం ఆదివారం నాడు మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 10వేల రూపాయలను విరాళంగా అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యం రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ ఎల్లం,నాయకులు వెంకట్ రెడ్డి,కృష్ణ రెడ్డి శివంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,శివంపేట ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,పెద్ద గొట్టిముక్కల మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్,నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు,

## క్రషార్ గుంతలో పడి యువకుడి మృతి

కంగ్టి, నవంబర్ 3(ప్రజాజ్యోతి)



మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని ఓ క్రషర్ గుంతలో కంగ్టి మండలానికి చెందిన యువకుడు పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని చాప్ట బి గ్రామానికి చెందిన మారుతి(24) కీసర మండలం ఫన్నీ గూడెం సమీపంలోని మెటల్ ఇండస్ట్రీ క్రషర్ లో పనిచేస్తున్నాడు. రోజువారీ గానే శనివారం విధులకు వెళుతూ క్రషర్ గుంతలో పడి మృతి చెందాడు. అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే డెడ్ బాడీని ఆయన స్వగ్రామం చాప్ట బి గ్రామానికి తరలించి ఆదివారం సాయంత్రం అంత్యక్రియలు చేశారు. ఈ మేరకు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చూసిన వారంతా కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## సిపిఎం మండల కార్యదర్శి గా పొదిలె రామయ్య

నాగర్ కర్నూల్ నవంబర్ 03 (ప్రజా జ్యోతి)




నాగర్ కర్నూల్ మండలం లో జరిగిన వివిధ ప్రజా ఉద్యమాల కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న పొదిలి రామయ్య నాగర్ కర్నూల్ మండల కార్యదర్శిగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేం దుకు కృషి చేస్తానని అన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

-కృష్ణా జలాల హక్కులను కాపాడాలి

-వైఫల్యాలను ఎండగట్టేందుకే భరోసా యాత్ర

-మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి



నాగర్ కర్నూల్ నవంబర్ 03 (ప్రజా జ్యోతి)

పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కృష్ణా జలాల హక్కులను కాపాడాలని కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టేందుకే రాష్ట్రంలో భరోసా యాత్ర చేపడుతున్నట్లు మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పూర్తిగా వైఫల్యం చెందడం తో మంత్రులు ఇష్టా రాజ్యాంగా మాట్లాడుతున్నారని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని మూడవ ప్యాకేజీ పనులను వెంటనే ప్రారంభించి త్వరత గతిన పూర్తి చేయకపోతే డిసెంబర్ 7న చేపడతామన్న దీక్ష యధావిధిగా కొనసాగుతుందన్నారు.కాల్వల సామర్థ్యాన్ని పెంచి రిజర్వాయర్లను పూర్తిచేస్తే భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం ఉందని సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలని మంత్రులు పేర్కొన్నా జిల్లాలకు చెందిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీకి చెందిన ముఖ్య నేతలు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్నా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నీట మునిగిన మోటార్లను పట్టించుకోవడంలేదని బురదలు ఇరుక్కున్న మోటార్లను నీటితో కడిగే తప్ప మరమ్మత్తులు ఎందుకు చేయలేదని అక్కడ రెండు మోటార్లు పనిచేయమని అధికారులు స్పష్టంగా చెప్పిన విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నారని కే ఎల్ ఐ ప్రాజెక్టు 300 మీటర్ల లోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించిన రోజే తాము పేర్కొనడం జరిగిందని బ్లాస్టింగ్ జరిగే సందర్భంలో కే.ఎల్.ఐ ప్రాజెక్టు మోటార్లకు ప్రమాదం ఏర్పడుతుందని చెప్పినప్పటికీ నిర్లక్ష్యం చేశారని అందువల్లే మోటార్లు నీటమునిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో వివిధ శాఖల మంత్రులు ఆయా శాఖల పని తీరుపై ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఒక్క శాఖలో కూడా మంత్రులు చిత్తశుద్ధిగా పనిచేయడం లేదని విమర్శించారు ఇచ్చిన 6 గ్యారంటీలలో మహిళలకు ఇచ్చిన 2500 పంపిణీ హామీ ఏమైందని, రైతులకు ఇస్తామన్న భరోసా ఎటు వెళ్లిందని, ఇందిరమ్మ ఇండ్లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు.ఈ సమావేశంలో అర్థం రవి, బాలా గౌడ్, లక్ష్మయ్య, సత్యం, వెంకటేష్, వెంకట్ స్వామి, అర్జునయ్య, సుబ్బయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ

-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల ఉసురుపోసుకుంటుండు

-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట ప్రజాజ్యోతి:

సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం బద్దిపడగ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రన్ని శనివారం సందర్శించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా ఆయన రైతులను ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్.. నెలరోజులైన వడ్లు కొనుగోలు చేయడం లేదు అని విమర్శించారు.సిద్దిపేట జిల్లాలో 3.60 లక్షల ఎకరాల్లో వానకాలం వరి సాగు అయిందని 9 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండుతాయి. కానీ ఇప్పటి వరకు అధికారులు వెయ్యి మెట్రిక్ టన్నుల వడ్లు కూడా కొనలేదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతుల ఓట్లు కావాలి.. రైతుల వడ్లు పట్టవు అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల ఉసురుపోసుకుంటుండు.20 రోజులుగా రైతులు ఇంటికి వెళ్లకుండా.. వడ్ల కల్లాల దగ్గరే కావాలి కాస్తున్నారు. అన్నారు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు దక్కడం లేదన్నారు.మాజీ సిఎం కేసీఆర్ హయాంలో వడ్లు కల్లాలకు రాకముందే సంచులు పంపించి, మిల్లులు టైయ్యప్ చేపించి, ట్రాన్స్ పోర్ట్ ఏర్పాటు చేసి మరీ రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేశారన్నారు.రేవంత్ సర్కార్ నెలరోజులైన వడ్లు కొనుగోలు చేయడం లేదన్నారు ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి రైతుల మద్దతు కోరాడు. కానీ ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదన్నారు.జగిత్యాల జిల్లా, మహబూబాబాద్, సూర్యాపేట, రాజన్నసిరిసిల్లలో రైతులంతా రోడ్కెక్కి ధర్నాలు చేస్తున్నారు.ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఒక్కరోజైన వడ్ల కొనుగోలుపై రివ్యూ చేపట్టావా? అని విమర్శించారు .ఓట్లప్పుడు ఊరురా తిరిగిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎందుకు రైతుల దగ్గరికి వెళ్లట్లేదు?. ప్రశ్నించారు.కేసీఆర్ రైతుబందు రెండు సార్లు ఇస్తే.. మూడుసార్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిండు. కానీ ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ఒక్కసారి కూడా రైతుబందు ఇవ్వలేదు.అన్నారు రాష్ట్రంలో మక్కలు కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయలేదు.అన్నారు.7,521లకు కొనుగోలు చేయాల్సిన పత్తి.. కేవలం 5000లకు రైతులు అమ్ముకుంటున్నారు.అన్నారు పత్తికి మద్దతు ధర లేకపాయే.. మక్కల కొనుగోలు కేంద్రాలు లేవు.. వడ్లు 1800లకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.అన్నారు.రాష్ట్రంలో ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ కాలేదన్నారు.వంద కారణాలు చూపించి చాలా మందికి రుణమాఫీ చేయలేదన్నారు.కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతుబందు డబ్బులు రైతుల ఖాతాల్లో వేశారు.అన్నారు కేసీఆర్ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలా జీతాలు ఆపి మరీ రైతులకు రైతుబందు డబ్బులు వేశారు.అన్నారు 11సార్లు కేసీఆర్ 72,815కోట్లు రైతుబందు డబ్బులు వేశారు. రైతులకు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, ఇచ్చే తెలివి కూడా రేవంత్ రెడ్డికి లేదన్నారు.ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్‌ను వదిలి, కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలి.అన్నారు రైతులకు మద్ధతు ధర, 500 బోనస్ ఇవ్వాలి.అన్నారు లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య , కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ దువ్వల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆభరణాలు లాప్ టాప్ అప్పగించిన డ్రైవర్ ను అభినందించిన పోలీసులు

అబ్దుల్లాపూర్ మెట్ నవంబర్1( ప్రజా జ్యోతి )

ఆటోలో ప్రయాణించిన ఓ మహిళ పోగొట్టుకున్న ఆభరణాలు లాప్టాప్ తిరిగి అప్పగించిన ఆటో డ్రైవర్ ను పోలీసులు అభినందించిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సుమాంజలి అనే మహిళ రాపిడో ఆటో నీ బుక్ చేసుకుని హయత్ నగర్ నుండి వనస్థలిపురం పిస్తా హౌస్ హోటల్ వద్దకు వచ్చి ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించి అక్కడి నుండి వెళ్ళిపోయింది. కొద్దిసేపు తర్వాత తాను ఆటోలో బ్యాగు మర్చిపోయిన విషయం గుర్తుకు వచ్చి వెళ్లి చూడగా అప్పటికే ఆటో వెళ్ళిపోయింది. వెంటనే సదరు మహిళ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ కు చేరుకొని తాను ఆటోలో ఒక బ్యాగ్ మర్చిపోవడం జరిగిందని, అందులో మూడున్నర తులాల బంగారు చైను ఒక లాప్టాప్ ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సుమాంజలి ఇచ్చిన ఫిర్యాదు పై వెంటనే స్పందించిన వనస్థలిపురం ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాస్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ భూక్య రాజేష్ ఫోన్ పే ఐడి ద్వారా ఆటో డ్రైవర్ ఫోన్ నెంబర్ గుర్తించి ఫోన్ చేయగా ఆటోలో పోగొట్టుకున్న రెండు బ్యాగులను ఆటో డ్రైవర్ తీసుకువచ్చి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో అప్పగించడం



జరిగింది. రెండు బ్యాగులను సదరు మహిళలకు అప్పగించిన పోలీసులు నిజాయితీని చాటుకున్న ఆటోడ్రైవర్ రమేష్ ను పోలీసులు అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఫిర్యాదు పై తక్షణమే స్పందించి తాను పోగొట్టుకున్న రెండు బ్యాగులను అప్పగించిన వనస్థలిపురం పోలీసులకు బాధితురాలు సుమాంజలి కృతజ్ఞతలు తెలియజేశారు.

# యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీక సదర్ సమ్మేళనం





**- సిఐ లిక్కీ కృష్ణంరాజు**

**- యాదవుల ఆధ్వర్యంలో వైభవంగా సదర్ ఉత్సవాలు**

యాచారం, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):

యాదవ సంస్కృతిలో భాగంగా నిర్వహించే సదర్ సమ్మేళనం యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీక అని సిఐ కృష్ణంరాజు అన్నారు. దున్నరాజుల విన్యాసాలు, వీక్షకుల కేరింతల నడుమ సదర్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని కురుమిద్దలో ఆదివారం యాదవ సోదరులు ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. దున్నపోతులను అత్యంత సుందరంగా అలంకరించారు. బ్యాండ్ చప్పుల్ల నడుమ యువకుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. సమ్మేళనంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పిఎస్ సిఐ లిక్కి కృష్ణంరాజు, ఎస్సై తేజం రెడ్డి పాల్గొన్నారు. కృష్ణంరాజు మాట్లాడుతూ ఏటేటా సదర్ ఉత్సవాలను జరుపుకోవడం మూగజీవులకు తాము ఇచ్చే ప్రాధాన్యతను తెలుపుతాయని అన్నారు. దీపావళి సందర్భంగా వచ్చే సదర్ సంబరాలు ప్రధానంగా యాదవ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. యాదవుల సంస్కృతి సంప్రదాయాలకు ఆత్మగౌరవానికి ప్రతీక సదర్ ఉత్సవాలని అన్నారు. సదర్ ఉత్సవాల్లో ఉత్సవ నిర్వాహకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీవరేజి పైప్ లైన్, సీసీ రోడ్ల నిర్మాణాలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ముషీరాబాద్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :

జియాగూడ మున్సిపల్ డివిజన్లో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉండిపోయిన పలు అభివృద్ధి పనులను దశల వారీగా చేపడుతున్నట్లు కార్పొరేటర్ బోహిని దర్శన్ పేర్కొన్నారు. ప్రాజెక్ట్ వర్క్స్ భాగంగా దుర్గానగర్లో సీవరేజి పైలైన్ ఏర్పాటుతో పాటు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బోహిని దర్శన్ మాట్లాడుతూ వాటర్ వర్క్స్ అండ్ సీవరేజి బోర్డు ప్రాజెక్ట్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనుల్లో భాగంగా జియాగూడ దుర్గానగర్ వీధిలో పురాతన సీవరేజి పైప్లైనను తొలగించి ప్రస్తుత జనాభా అవసరాలకు అనుగుణంగా భాగీ సీవరేజి పైప్లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పైప్లైన్ నిర్మాణం పూర్తికాగానే రోడ్డును చదును చేయించి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామని ఆయన వెల్లడించారు. జియాగూడ వెంకటేశ్వరనగర్ నాలా పైకప్పు నిర్మాణం, ఇమాంపురా, ఇందిరానగర్లోని 14 గల్లీలు, కేశవస్వామినగర్ తదితర ప్రాంతాలలో కూడా పురాతన సీవరేజి పైప్లైన్ల స్థానంలో నూతన పైప్లైన్ నిర్మాణానికి, జియాగూడ మెయిన్ రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందని కార్పొరేటర్ బోహిని దర్శన్ వివరించారు.





ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు మనీష్ జైన్, జె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు చేయూత

**-15000 రూపాయల నగదు అందజేసిన మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్త**



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 03

శివ్వంపేట మండలం చండి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కి మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి15000 వేల రూపాయలు విరాళం అందజేశారు,ఈ కార్యక్రమంలో టీం మెంట్స్ శేషంక్, రాజేందర్, వినోద్, ఛత్రపతి, లక్ష్మీకాంత్ టీం మెంట్స్, మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యం రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ ఎల్లం, వెంకట్ రెడ్డి,కృష్ణ రెడ్డి,పత్రాల శ్రీనివాస్ గౌడ్, ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, శ్రీశైలం యాదవ్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 03




ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్ట్,రిమాండ్ కు తరలింపు,శివ్వంపేట మండలం శభాష్ పల్లి గ్రామ శివారులో గల హనుమంత రెడ్డి కి చెందిన ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్న తూప్రాన్ సిఐ రంగ కృష్ణ,తూప్రాన్ ఎస్ఐ శివానందం,వెల్దుర్తి ఎస్సై రాజు,మరియు సిబ్బంది,వారి నుండి ఒక లక్ష 7500,మూడు కార్లు,8సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని,ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ రంగా కృష్ణ తెలిపారు.

# సదర్ లో సై ఆటలు యాదవుల అన్నల ఆటలు



మొయినాబాద్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామ అనుబంధ గ్రామం అయిన జీవన్ గూడలో సదర్ లో సై ఆటలు యాదవుల అన్నల ఆటలు అంటూ యాదవ కులస్తులు దీపావళి పెద్ద పడుగ సదరు పండుగ ఘనంగా జరుపుకుంటారు.జీవన్ గూడ యవర్ గ్రీన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదరు నిర్వహించారు. యాదవుల కులస్తులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాదవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు..